క్లుప్తంగా

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్‌ఎస్ నాయకులు


పార్టీలోకి ఆహ్వానిస్తున్న మక్కాన్‌సింగ్

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ ఎల్కలపెల్లిగేట్, పాలకుర్తి మండలం ఎఫ్‌సీఐ ఎల్కలపెల్లి గ్రామపంచాయతీకి చెందిన బీఆర్‌ఎస్ మైనార్టీ సంఘం నాయకులు మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. 14వ డివిజన్ కాంగ్రెస్ ఇన్‌చార్జి బూర్ల శ్రీనివాస్, పార్టీ కార్పొరేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎండీ గౌస్ ఆధ్వర్యంలో పార్టీ నియోజకవర్గం అభ్యర్థి మక్కాన్‌సింగ్ పార్టీలోకి ఆహ్వానించారు. మక్కాసింగ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఎండీ మోహిత్, కలీం ఇమ్రాన్, సిరాజ్, అజీమ్, నసీంబేగ్, మజీద్, మజాద్ పాల్గొన్నారు.

ఎల్లమ్మతల్లికి ప్రత్యేక పూజలు


ప్రత్యేక పూజలు చేస్తున్న మహిళలు

సుల్తానాబాద్: మున్సిపల్ పరిధిలో ఉన్న పూసాలలో ఉన్న ఎల్లమ్మ తల్లి ఆలయంలో గీత కార్మికులు, గౌడ కులస్తులు, మహిళలు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన మహిళలు అమ్మవారికి ఒడిబియ్యం, చీర సమర్పించారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం


మాట్లాడుతున్న అక్బర్ అలీ

సుల్తానాబాద్: రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ మైనార్టీ సెల్ చైర్మన్ ఎస్కె అక్బర్ అలీ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రజా వ్యతిరేకత రోజురోజుకూ పెరుగుతోందని, ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తున్న తీరే దీనికి నిదర్శనం అన్నారు. కర్నాటకలో వచ్చిన ఫలితాలే రాష్ట్రంలో రానున్నాయని, జిల్లాలో పెద్దపల్లి , రామగుండం, మంథని అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఎస్పీ రాజయ్యగౌడ్, సీనియర్ నాయకులు ఎనమాల శంకర్, మీర్జా శెక్కీల్, హైమద్, హసన్ అలీ ఉన్నారు.

ప్రభుత్వ 'లా' సెక్రెటరీకి సన్మానం


తిరుపతిని సన్మానిస్తున్న స్థానికులు

సుల్తానాబాద్: రాష్ట్ర ప్రభుత్వ లా సెక్రెటరీగా బాధ్యతలు చేపట్టిన రేండ్ల తిరుపతిని స్థానికులు సోమవారం సన్మానించారు. సుల్తానాబాద్‌కు వచ్చిన సందర్భంగా వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రవణ్ కుమార్ ప్రత్యేక పూజలు చేసి సన్మానించారు. స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, మాజీ వార్డుసభ్యులు అమిరిశెట్టి తిరుపతి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గజబీంకార్ జగన్, మాజీ ఎంపీటీసీ పల్లా సురేశ్, సాదుల సుగుణాకర్, సర్వేష్, రమేశ్, రాజేంద్రప్రసాద్ ఉన్నారు.

బీఆర్‌ఎస్‌కు రాజీనామా

ఎలిగేడు: మండల కేంద్రానికి చెందిన బుర్ర వీరస్వామిగౌడ్ బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. జిల్లా అధ్యక్షుడు, మండలాధ్యక్షుడికి మంగళవారం రాజీనామా పత్రం పంపినట్లు ఆయన తెలిపారు. 2010 నుంచి మండలంలో క్రియాశీలకంగా పార్టీకి పనిచేశారు. పార్టీకి క్రియాశీల సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు.

31న ఓదెల సర్వసభ్య సమావేశం

ఓదెల: మండల సర్వసభ్య సమావేశం 31న మంగళవారం ఉదయం 11గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఓదెల ఎంపీడీవో జి.సత్తయ్య తెలిపారు. ఎంపీపీ కునారపు రేణుకదేవి అధ్యక్షతన జరిగే మండల సభకు ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి హాజరవుతారన్నారు. ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు హాజరుకావాలని ఎంపీడీవో సూచించారు.


కమాన్‌పూర్: శమీపూజలో ప్రజలు


ఓదెల మల్లికార్జునస్వామి దేవస్థానంలో శమీపూజ


ధర్మారం: శమీపూజలో గ్రామస్తులు


సుల్తానాబాద్‌లో జమ్మిచెట్టు వద్ద పూజలు


రామగుండం: తబితా ఆశ్రమంలో..


ఎలిగేడులో జమ్మిచెట్టుకు పూజ


జ్యోతినగర్: ఆయుధపూజలో సీఐ చంద్రశేఖర్


జూలపల్లి: మండల కేంద్రంలో జమ్మిచెట్టుకు పూజ

ఘనంగా విజయదశమి వేడుకలు

జిల్లావ్యాప్తంగా దసరా వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. దప్పుచప్పుళ్లతో ఊరేగింపుగా వెళ్లి జమ్మిచెట్టుకు పూజలు చేశారు. జమ్మి ఆకు ఒకరికి ఒకరు ఇచ్చిపుచ్చుకుని అలాయి బలాయి తీసుకున్నారు. పోలీస్‌స్టేషన్లలో ఆయుధ పూజ చేశారు. రావణ దహన వేడుకలు నిర్వహించారు. జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. - సాక్షి నెట్‌వర్క్


కాల్వశ్రీరాంపూర్: ఉత్సవమూర్తుల రథం ఊరేగింపు


రామగుండం: జెన్‌కో గ్రౌండ్‌లో రామ్‌లీలా వేడుకలు ·


సుల్తానాబాద్‌లో వేణుగోపాలస్వామి రథోత్సవం


ముత్తారం: కేశనపల్లిలో..

బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతే లక్ష్యం


పార్టీలోకి ఆహ్వానిస్తున్న దాసరి ఉష

పెద్దపల్లిరూరల్: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేసేందుకే ఎన్నికల బరిలో దిగుతున్నానని పెద్దపల్లి బీఎస్పీ అభ్యర్థి దాసరి ఉష అన్నారు. నియోజకవర్గ పరిధిలోని వార్డు మెంబర్స్ దొమ్మటి ప్రభాకర్, కలవేన రవీందర్, ఈర్ల సదానందం, మిలుకుల సదానందం, కూర్మ మధుకర్, నల్లగొండ స్వామి గౌడ్, పెరక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కలవేని రవీందర్ మంగళవారం బీఎస్పీలో చేరారు. కాగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు తోట వెంకటేశ్‌పటేల్, పెద్దపల్లి అసెంబ్లీ మహిళా కన్వీనర్ అముదల అరుణ, అసెంబ్లీ కోశాధికారి ఎండీ రియాజ్, సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు బోయిని రంజిత్, ఉపాధ్యక్షుడు కొల్లూరి నర్సయ్య, కోశాధికారి అల్లెపు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

బీఎస్పీలో చేరిన మాజీ సర్పంచ్

ఓదెల: మండలంలోని శానగొండ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బొమ్మ చంద్రయ్యగౌడ్ బీఎస్పీ పెద్దపల్లి అభ్యర్థి దాసరి ఉష ఆధ్వర్యంలో మంగళవారం పార్టీలో చేరారు. మండలంలో పార్టీ విస్తృత ప్రచారం, అభివృద్ధి కోసం పాడుపడతానని చంద్రయ్యగౌడ్ తెలిపారు.

కాంగ్రెస్ మైనార్టీ డివిజన్ అధ్యక్షుడిగా మోహిద్

ఫెర్టిలైజర్‌సిటీ: కాంగ్రెస్ రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ మైనార్టీ డివిజన్ అధ్యక్షుడిగా మోహిద్ నియమిస్తూ పార్టీ కార్పొరేషన్ మైనారిటీ అధ్యక్షుడు కాజా నజీముద్దీన్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. కాగా కాంగ్రెస్ రామగుండం నియోజకవర్గం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ నియామక పత్రం అందించారు. 14వ డివిజన్ ఉపాధ్యక్షుడిగా సిరాజుద్దీన్, ప్రధాన కార్యదర్శిగా సలీం, కార్పొరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఇమ్రాన్ ఖాన్‌ను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపుకోసం కృషిచేస్తానని పేర్కొన్నారు.

మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

సుల్తానాబాద్: బీఆర్‌ఎస్ ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సూచించారు. మున్సిపల్ పరిధిలోని పూసాలలో మాజీ జెడ్పీటీసీ గుర్రాల మల్లేశం గృహంలో మంగళవారం పలువురు నాయకులు కలిసి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ముందు ఉంటారని వివరించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వని హామీలు సైతం నెరవేర్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. రైతు సమన్వయ కమిటీ జిల్లా చైర్మన్ పాల రామారావు, జిల్లా రైస్ మిల్లర్స్ నాయకులు కోట రంగారెడ్డి, పురం రమణ ఉన్నారు.


సమావేశమైన ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

ఇంటింటా మేనిఫెస్టో అందాలి..

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పార్టీ మేనిఫెస్టో ఇంటింటా అందాలని ఎంపీపీ బాలాజీరావు, పార్టీ మండల అధ్యక్షుడు ప్రేమ్‌చందర్ రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ప్రతిపక్ష పార్టీల హామీలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, ప్రజలకు దగ్గరగా ఉన్న మేనిఫెస్టో బీఆర్‌ఎస్ పార్టీదేనన్నారు. ఆచరణలోకి వచ్చే హామీలనే ప్రభుత్వం అందజేస్తుందని, ప్రజలకు వివరించాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. మండల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

ప్రతిపక్షాలకు ఓటమి తప్పదు

పెద్దపల్లిరూరల్: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్షాలకు ఓటమి తప్పదని, రాష్ట్రంలో కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం, నియోజకవర్గంలో హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా విజయం సాధిస్తానని దాసరి మనోహర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఏఐఎస్‌ఎఫ్ పెద్దపెల్లి జిల్లా మాజీ అధ్యక్షుడు ఈదునూరి ప్రేమ్‌కుమార్ మంగళవారం పార్టీలో చేరగా ఎమ్మెల్యే కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, బీఆర్‌ఎస్ నాయకుడు పల్లె మధు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే ఊరూరా అభివృద్ధి

ఓదెల: కాంగ్రెస్‌కు ఓటేస్తే ఊరూరా అభివృద్ధి పనులు జరుగుతాయని కాంగ్రెస్ పెద్దపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు చింతకుంట విజయరమణారావు అన్నారు. మండలంలోని శానగొండలో మంగళవారం గడపగడపకూ కాంగ్రెస్ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా విజయరమణారావు మాట్లాడుతూ బీఆర్‌ఎస్, బీజేపీ ప్రభుత్వాలు పేద ప్రజానీకానికి చేసిందేమీ లేదని ఆరోపించారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి రవిగౌడ్, మండల అధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి, సీనియర్ నాయకులు చీకట్ల మొండయ్య, నాయకులు కోదాటి మనోహర్‌రావు, రెడ్డి రజనీకాంత్‌గౌడ్, ఆళ్ల సుమన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఓదెల: ప్రచారంలో విజయరమణారావు

కాంగ్రెస్‌లో చేరిన వార్డుసభ్యులు

జూలపల్లి: మండలంలోని నాగులపల్లెకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు, వార్డుసభ్యులు, మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు సమక్షంలో మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు మల్లారపు రాజమ్మ, కందుకూరి మల్లేశం, మహేశ్, మాజీ వార్డు సభ్యులు మల్లారపు మల్లేశం, లచ్చయ్య, పంబాల సాగర్, మహేశ్, కాల్వ శివగణేశ్, నవీన్, వెంకటయ్య, రాజు, ధూళికట్ట సింగిల్‌విండో చైర్మన్ వేణుగోపాలరావుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని ఇదులాపూర్, వెన్నంపల్లి గ్రామాలకు చెందిన పలువురు యువకులు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని టీపీసీ ఉపాధ్యక్షుడు, పార్టీ పెద్దపల్లి అసెంబ్లీ అభ్యర్థి విజయరమణారావు అన్నారు. వారందరికీ ఆయన పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్ నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, నాయకులు పులి ఇంద్రకరణ్‌రెడ్డి, అల్లం దేవేందర్, బంగారు రమేశ్, సబ్బని రాజమల్లు, మునీర్, క్రాంతి, రాణవేన సీను తదితరులు పాల్గొన్నారు.

నేడు బీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశం

ముత్తారం: ముత్తారంలోని వెంకటలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో బుధవారం బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఉంటుందని ఎంపీపీ జక్కుల ముత్తయ్య పటేల్ తెలిపారు. ఉదయం 10గంటలకు జరిగే సమావేశానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి జెడ్పీచైర్మన్ పుట్ట మధూకర్ హాజరవుతారని పేర్కొన్నారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు సకాలంలో రావాలని ఎంపీపీ కోరారు.

భవాని యూత్ అధ్యక్షుడిగా నల్లి నరేశ్

జ్యోతినగర్: భవాని యూత్ అధ్యక్షుడిగా నల్లి నరేశ్‌ను నియమిస్తూ యూత్ ఫౌండర్స్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణకాలనీలోని భవాని యూత్ అధ్యక్షుడిగా నిస్వార్థంగా సేవలందిస్తున్న నల్లి నరేశ్‌ను నియమించడంపై పలువురు అభినందనలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన యూత్ ఫౌండర్స్‌కు ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

స్థలవివాదంతో ఆగిన దసరా వేడుకలు


జమ్మి ఉత్సవాలకు వచ్చిన జనాలను అదుపు చేస్తున్న పెద్దపల్లి ఏసీపీ ఎడ్ల మహేశ్

కాల్వశ్రీరాంపూర్: మండల కేంద్రమైన కాల్వశ్రీరాంపూర్‌లో ఓ సామాజిక వర్గానికి చెందిన స్థల వివాదంతో దసరా వేడుకలు అర్ధంతరంగా నిలిచిపోయాయి. జమ్మి ఉత్సవాలకు వచ్చిన ప్రజలు నిరాశతో వెనుదిరిగి వెళ్లిపోయారు. పాండవ రథం ఊరేగింపు సమయంలో తోపులాట ఘర్షణ వాతావరణం ఏర్పడింది. పెద్దపల్లి డీసీపీ ఎడ్ల మహేశ్ నేతృత్వంలో ర్యాపిడ్ పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సుల్తానాబాద్ సీఐ జగదీశ్, ఎస్సై శ్రీనివాస్, పోలీసు సిబ్బంది అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పర్యవేక్షణ చేశారు.

కళాకారులకు డప్పులు అందజేత


డప్పులు పంపిణీ చేస్తున్న సర్పంచ్ రవీందర్‌రెడ్డి, రిటైర్డ్ వార్డెన్ రమణారెడ్డి

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని లక్ష్మీపురం గ్రామ పంచాయతీ పరిధిలోని రాయపేటలో సోమవారం రిటైర్డ్ సాంఘిక సంక్షేమ హాస్టల్ వార్డెన్ రమణారెడ్డి తన కుమారుడు వంగల రాజు మెమోరియల్ ట్రస్ట్ పేరున డప్పు కళాకారులకు డప్పులు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ కాల్వశ్రీరాంపూర్, కమాన్‌పూర్, కొలనూర్ తదితర గ్రామాల్లో సాంఘిక సంక్షేమశాఖ హాస్టల్ వార్డెన్‌గా పని చేసిన రమణారెడ్డి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని కొనియాడారు. పంచాయతీ పాలక వర్గం, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైభవంగా దుర్గామాత నిమజ్జనం


జ్యోతినగర్: అమ్మవారి ఊరేగింపులో పాల్గొన్న మహిళలు


జూలపల్లిలో నిమజ్జనానికి తరలింపు


కాల్వశ్రీరాంపూర్: దుర్గామాత ఊరేగింపు


కమాన్‌పూర్: గుండారంలో..


ముత్తారం: అడవిశ్రీరాంపూర్‌లో..


గోదావరిఖనిటౌన్: మార్కండేయకాలనీలో..


ఎలిగేడులో దుర్గామాత శోభాయాత్ర

జిల్లావ్యాప్తంగా దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజులు మండపాల్లో కొలువుదీరిన అమ్మవారిని మంగళవారం నిమజ్జనానికి ఊరేగింపుగా తరలించారు. దప్పుచప్పుళ్లు, కోలాట నృత్యాలతో అమ్మవారి శోభాయాత్ర ప్రజలు వైభవంగా నిర్వహించారు. ఊరేగింపులో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం నిమజ్జనానికి తరలించారు. నవరాత్రి పూజలు చేసిన ఆయా గ్రామాల్లోని దుర్గాదేవికి అలంకరించిన చీరలను వేలం వేశారు.
– సాక్షి నెట్‌వర్క్

పార్టీ కోసం పనిచేసే వారికి టికెట్ ఇవ్వాలి


మాట్లాడుతున్న సంజీవరెడ్డి

సుల్తానాబాద్: బీజేపీ కోసం అహర్నిశలు పనిచేస్తున్న వారికి టికెట్ కేటాయించాలని పార్టీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కర్రె సంజీవ రెడ్డి, మండల అధ్యక్షుడు కడారి అశోక్‌రావు కోరారు. మండల కేంద్రంలోని యశోద నరహరి ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పార్టీ అభివృద్ధి కోసం గ్రామస్థాయి నుంచి కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్‌కు ఇద్దరిలో ఎవరికి టికెట్ వచ్చినా పని చేస్తామని పేర్కొన్నారు. తిరుపతియాదవ్, మహేందర్‌యాదవ్, రాజేంద్రప్రసాద్, తిరుపతి, సత్యనారాయణ, రాజన్న పాల్గొన్నారు.